## రేపు క్రీడాకారుల ఎంపికలు

వనపర్తి టౌన్, నవం బర్ 8: జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో శుక్ర వారం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్-14 వాలీబాల్ బాల, బాలికల టోర్నమెంట్, క్రీడా కారుల ఎంపిక ఉంటుందని ఎస్జీఎఫ్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి బుధవాం ప్రకటనలో తెలిపారు. టోర్న మెంట్, సెలక్షన్స్‌లో పాల్గొనే క్రీడా కారులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ఒరిజినల్ బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో హాజరు కావాలని సూచిం చారు. 14మం డలాల పీఈటీలు, పీడీలు, బాల బాలికల జట్లను ఉదయం 9గంటలలోగా రిపోర్టు చేయాలని సూచించారు. అవకాశాన్ని వాలీబాల్ క్రీడా కారులు సద్విని యోగం చేసుకో వాలని సూచించారు.

## మూడు నామినేషన్లు దాఖలు

వనపర్తి, నవంబర్ 8: వనపర్తి నియో జకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీగా నిలిచేందుకు బుధవారం మూడు నామినేషన్లు దాఖ లైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు తెలిపారు. కాంగ్రెస్ తరఫున పెద్దమందడి మండలానికి చెందిన తూడి మేఘారెడ్డి, మంచిర్యాల జిల్లాకు సంబంధించిన దేవా పుర్ మండలం, కాసీపేట్‌కు చెందిన గొండి వెంక టరమణ ఇండిపెం డెంట్ అభ్యర్థిగా, ధర్మసమాజ్ పార్టీ తర ఫున బంకల ఎల్లయ్య నామినేషన్ వేశారు. వనపర్తి నియోజకవర్గానికి ఇప్పటి వరకు మొత్తం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఆయన తెలిపారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



మల్లయ్యయాదవ్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న అధికారులు

పెద్దమందడి, నవం బర్ 8: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో బుధవారం జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ ఖాజాకుతుబుద్దీన్ తెలిపారు. ఈ శిబిరాన్ని ఎంపీడీవో అఫ్జలుద్దీన్‌తో కలిసి ప్రారంభిం చినట్లు ఆయన చెప్పారు. గ్రామాల్లోని యువకులు పాల్గొని రక్తదానం చేసినట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా 20సార్లు రక్తదానం చేసిన మల్లయ్యయాదవ్‌ను సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. శిబిరాన్ని విజయవంతం చేసి రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు అహ్మద్‌బిన్ ఓమర్, ఎంపీడీవో అఫ్జల్, డిప్యూటీ తాసీల్దార్ శ్రీధర్‌బాబును జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ అభినందిం చారు. కార్యక్రమంలో వైద్యులు వీణ, రక్తనిధి కేంద్రం పర్యవేక్షకులు లక్ష్మీపతి, సాంకేతిక నిపుణులు శ్రీనివా సులు, గంధం లక్ష్మి, రమేశ్, కార్తీక్, ఇఫ్తెకార్, అలీ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభకు మాదిగ ఉపకులాలు తరలిరావాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

వనపర్తి టౌన్, నవం బర్ 8: హైదరా బాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈనెల 11న నిర్వహించే మాదిగ ఉపకు లాల మహాసభను విజయవంతం చేయాలని ఎంఎ స్ఎఫ్ జిల్లా అధ్య క్షులు మొక్కలపల్లి పరశురాముడు మాదిగ పిలు పునిచ్చారు. బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని జూని యర్ కళా శాలలో మాదిగల విశ్వరూప సన్నా హక సమావేశం గుడిసె అనిల్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా పర శురాముడు హాజరై మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును వచ్చే పార్ల మెంట్ శీతా కాల సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పిం చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ ఉపకు లాల విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నారన్నారు. ఈ మహాస భకు జిల్లాలోని మాదిగ ఉపకు లాల విద్యార్థులు, ప్రజలు, ప్రజా స్వామ్య వాదులు లక్షలాదిగా తర లిరా వాలని పిలు పుని చ్చారు. కార్య క్రమంలో ఎంఎ స్ఎఫ్ ఉపా ధ్యక్షుడు మహేశ్‌మాదిగ, ఆత్మకూరు మండల నాయకులు అనిల్, ఆంజనేయులు, గ్రేస్, మానస, శంకర్, హరిణి, శివ లీల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తిలో భిన్నమైన ప్రగతి

- సాహసోపేతమైన చొరవతోనే విశేష అభివృద్ధి
- మంత్రి నిరంజన్‌రెడ్డికి మరోసారి అవకాశమివ్వాలి
- బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు

పెబ్బేరు, నవంబర్ 8: బీఆర్ఎస్ హయాంలో మంత్రి నిరంజన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో నియో జకవర్గం విశేషమైన అభివృద్ధిని సాధిం చిందని జిల్లా అధికార ప్రతినిధి, వనపర్తి మున్సిపల్ వైస్‌చైర్మన్ వాకిటి శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం పెబ్బేరులోని బీఆర్ఎస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. గతంలో ఎప్పుడూ చూడని, ఎవరూ ఊహిం చని అభివృద్ధి పనులు నిరంజన్‌రెడ్డి హయాంలో జరిగాయని చెప్పారు. జిల్లా ఏర్పాటు, కలెక్టరేట్, మెడికల్, నర్సింగ్, జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళా శాల ఏర్పాటుతోపాటు వంద పడకల దవఖాన ప్రతిపాదనలు ఉన్నా యన్నారు. 60 లిఫ్ట్‌ల ద్వారా అన్ని చెరు వులు నింపి, నీలివిప్లవంతో మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ జరిగిందన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా పెబ్బేరులో మత్స్య కళాశాలను ఏర్పాటు చేశారని, ముదిరాజ్‌లకు రాజకీయంగా ప్రాధాన్యతనిచ్చేం దుకు కేసీఆర్ హామీ ఇచ్చారని ఆయన చెప్పారు. జిల్లాకేంద్రంలో ఎకరా స్థలంలో రూ.2కో ట్లతో ముదిరాజ్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో రైత బంధు ద్వారా 92వేల మంది రైతులకు రూ.756 కోట్లు, రైతుబీమా ద్వారా 14వందల రైతులకు రూ.70 కోట్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా 17,330 మందికి రూ.93 కోట్లు పంపిణీ చేశారన్నారు. అలాగే, 17వేల మందికి సీఎం ఆర్ఎఫ్ సాయం అందిందని, 41,561 మందికి ఆసరా పింఛన్ల పంపిణీ జరు గుతోందన్నారు. పాల మూరు-రం గారెడ్డి పథకం కింద ఏదుల రిజర్వాయర్ ఏర్పాటు చరిత్రలో నిలిచిపో తుందని వాకిటి శ్రీధర్ అన్నారు.

### పెబ్బే రు సంతకు శాశ్వత పరిష్కారం

మంత్రి నిరంజన్‌రడ్డి ప్రత్యేక చొరవ తోనేదశా బ్దాలుగా పరిష్కారానికి నోచుకోని పెబ్బేరు సంతకు శాశ్వత స్థలం కేటాయించి, అభివృద్ధి పనుల నిమిత్తం రూ.5 కోట్లు మంజూరు చేయిం చారని మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ అన్నారు. రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోయిన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు, ఇంటి స్థలాల కేటా యింపునకు హామీ ఇచ్చారని తెలిపారు. పేదలకు డబుల్‌బెడ్రూం ఇండ్లను పంపిణీ చేశామని, పదెకరాల్లో స్టేడియం నిర్మాణం జరుగుతోందని, రూ.కోటితో వైకుంఠధామం ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వివరించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుచ్చారెడ్డి మాట్లాడుతూ.. గురువారం నిరంజన్‌రెడ్డి నామినేషన్ కార్య క్ర మానికి స్వచ్ఛందంగా కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట బాలరాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, నాయకులు పెద్దింటి వెంకటేశ్, సాయినాథ్, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

పెద్దమందడి, నవంబర్ 8: మండలంలోని జగత్‌పల్లికి చెందిన కాంగ్రెస్ సీని యర్ కార్యకర్త తిరుపతయ్య యాదవ్ ఆయన కుటుంబ సభ్యులు బుధవారం రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎ స్‌లో చేరారు. ముందుగా పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరు తున్నామని, నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గెలు పునకు తమవంతు బాధ్యతగా పనిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోస పోవద్దని బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో సుప రిపాలన సాధ్యమని పేర్కొన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ప్రతికార్యకర్తకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, పాతకొత్త తేడా లేకుండా గ్రామాల్లో బీఆర్ఎస్ గెలు పునకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు, మ్యాని ఫెస్టోలోని అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి మంత్రి నిరం జన్‌రెడ్డిని గెలిపించుకొని నియో జకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీని వాస్‌రెడ్డి, ఉపా ధ్యక్షుడు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో తిరుపతయ్య కుటుంబ సభ్యుల తోపాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చేరారు. కార్య క్రమంలో సర్పంచ్ అనంత మద్దిలేటి, ఉపసర్పంచ్ బుచ్చన్న, నాయకులు కృపానందం, పార్టీలో చేరిన వారు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న జగత్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

## వాలీబాల్ జట్టుకు ఎంపిక

పాల మూరు, నవం బర్8: పాల మూరు విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించిన ఎంపికలో వాలీబాల్ జట్టుకు ఎంవీఎస్ డిగ్రీ కళా శాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ డా.సత్యభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజెడ్‌సీ ఫైనల్ ఇయర్ చదువుతున్న షఫీ, బీఏ రెండో సంవత్సరం చదువుతున్న మీర్జా, ఇర్షాదుద్దీన్ బేగ్, బీఏ రెండో సంవత్సరం చదువుతున్న శివకు మార్, బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న పూజ ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులు ఆల్ ఇండియా సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నీలో పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను అధ్యాపక బృందం అభినం దించారు.

## జోరుగా ఇంటింటి ప్రచారం

ఖిల్లా ఘణపురం, నవంబర్ 8: మండల కేంద్రం తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. మండలంలోని మామిడిమా డలో బీఆర్ఎస్ అధ్యక్షుడు బండ్ల గోపాల్ ఆధ్వర్యంలో గడప గడపకూ తిరుగుతూ ప్రచారం చేశారు. రాబోయే ఎన్నికల్లో నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వ్యవ సాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపిం చుకుం దామని, మంత్రి నిరం జన్‌రెడ్డి కృషితో నియో జకర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు, రానున్న ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని ముందుకు కొన సాగిస్తున్నారు. మంత్రిని మరో సారి గెలిపిం చుకుందాం.. నియో జకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుం దామని ప్రజలకు సూచించారు. కార్య క్రమంలో గ్రామ నాయకులు సత్యన్న, నాగన్న, శేఖర్, గోవర్ధన్, రవి, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మామిడిమాడలో ఇంటింటి ప్రచారంలో మంత్రికి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



పెద్దమందడిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఈవో జగదీశ్వర్‌రెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- సీఈవో జగదీశ్వర్‌రెడ్డి

పెద్దమందడి, నవంబర్ 8: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీఈవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం తోపాటు మండలంలోని అల్వాల, పామిరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రాథమిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ.. రైతులు పండిం చిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయిం చుకోవాలని కోరారు. దళారీలను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేసుకొని మద్దతు ధరను రైతులకు కల్పిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిం చాలన్నారు. కార్య క్రమంలో ప్రాథమిక సహ కార సొసైటీ సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.